RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి17 పేజీలు 08 మంగళవారం01 జులై2025

# పటాన్‌చెరులో భారీ పేలుడు..




మన సాక్షి గొంతుక డెస్క్ పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు సంభవించింది. సీగాచి కెమికల్స్ అనే రసాయన పరిశ్రమలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలుకోల్పోగా.. 38 మందికి పైగా గాయాలయ్యాయి. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈరోజు ( జూన్ 30, 2025 ) ఉదయం ఈ దారుణ ఘటన చోటు చేసుకోగా.. ఊహించని ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

# బీజేపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేశారు.రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారుకిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో కుండపోత వాన..!



# 'బనకచర్ల'కు అనుమతులు నిరాకరించిన కేంద్రం

మన సాక్షి గొంతుక డెస్క్ బనకచర్లపై ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఒత్తిళ్ల మేరకు ప్రాజెక్టు అనుమతులపై వెనక్కి తగ్గిందిగోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్లకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు కోసం కోరిన పర్యావరణ అనుమతులను తిరస్కరించింది. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పోరాటానికి ఫలితం లభించింది.





# బిజెపి అధికారంలోకి వస్తే బిసి నేతే సిఎం


మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ అధికారంలోకి వస్తే తప్పకుండా బీసీ నాయకుడే ముఖ్యమంత్రి అవుతాడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక ప్రకటన చేశారు. బిజెపిలో ఇప్పటికే బీసీల్లో తనకు, లక్ష్మణ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారని అన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎవరైనా పోటీ పడవచ్చునని, అధ్యక్ష పదవి రానంత మాత్రాన మిగిలిన వారు డమ్మీలు కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బిజెపి రాష్ట్ర కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు పేరును ఖరారు చేయడం, ఆయనతో నామినేషన్ వేయించే కార్యక్రమం సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది.

# చంద్రబాబు గ్రాఫ్ పడిపోయింది



మన సాక్షి గొంతుక డెస్క్ నిన్నటి పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్ధాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారు" అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు



మన సాక్షి గొంతుక డెస్క్ రాజధాని అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ దక్షిణాసియాలోనే మొదటిదని ఐటీ, విద్య, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఇందులో ఐదేళ్లలో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. 50కి పైగా యూనికార్న్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ వ్యాలీ చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్‌గా పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాపలో ఆయన మాట్లాడారు. వచ్చే జనవరి 1న ప్రారంభించే ఈ క్వాంటమ్ వ్యాలీకి అనుబంధంగా.. ఆలోచనలను ఆవిష్కరణలుగా.. ఆవిష్కరణలను పరిశ్రమలుగా మార్చే ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదని.. నిరంతర కొనసాగుతుందని.. దీనికి అమరావతి కేంద్ర బిందువుగా ఉంటుందని అన్నారు. క్యూబిక్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయోఎలక్ట్రానిక్స్ వరకూ.. అల్గారిథం అభివృద్ధి నుంచి క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి వస్తుందని, ఇది చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు.

# మన సాక్షి గొంతుక

మంగళవారం01 జులై2025




## పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివి.. శంకరయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జూన్ 30 రాజంపేట నియోజకవర్గం పెనగలూరు మండలం దామనాచర్ల లో సోమశెట్టి శంకరయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివి అని రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు నీటి వసతులు స్కూల్ వసతులు పేదలకు వేలాది మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘనత బ్రహ్మయ్యకే దక్కుతుందని ఆయన అన్నారు. వైద్యరంగంలో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన పసుపులేటి బ్రహ్మయ్య లాగా ఇప్పటి నాయకులు కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో నడిపించాలని శంకరయ్య అన్నారు. వాళ్ల వారసులు ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. ఒకప్పుడు నడవలేని స్థితిలో ఉన్న మా గ్రామ రోడ్డు ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉందంటే కారణం మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య అని ఆయన గుర్తు చేసుకున్నాడు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 30 (మన సాక్షి గొంతు క ):శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బి. కురుమూర్తి,19000 సి. మొగులమ్మ, 29,000 సి. హైమావతి 18000 టి. బాలకృష్ణ 5000 ఎండి. గౌసియా బేగం 5000 కే. రంగస్వామి 22000 పి.రూప 10.000 జి.రంగారెడ్డి 24000 పి. కీర్తన 18000 వీరికిప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి చేతులమీదుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు పసుల రాముడు, గ్రామ ఉపాధ్యక్షుడు రామరాజు, సేరుపల్లి వెంకటేష్ సాగర్ మండల ఉపాధ్యక్షుడు, జానంపేట ఇమ్రాన్, బహుజన రమేష్ , శాంతయ్య, సురేష్ ల్యాబ్, తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాల పేర్లతో విద్యా వ్యాపారం చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 30 హైదరాబాద్ ఇంటర్మీడియట్ పుస్తకాల పేర్లతో విద్యా వ్యాపారం చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు స్థానిక కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్.వేదికలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతున్నదన్నారు. ప్రధానంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను ,విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి ఇంటర్మీడియట్ పుస్తకాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో అక్రమంగా వేలాది రూపాయలను పుస్తకాల రూపంలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.. కావున అధికారులు తక్షణమే స్పందించి అక్షర శ్రీ జూనియర్ కళాశాలపై తనిఖీలు నిర్వహించాలని, పుస్తకాల రూపంలో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని బి.డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘముగా అధికారులను కోరారు.



## మరకత శివాలయాన్ని దర్శించుకున్న సీనియర్ టాలీవుడ్ నటుడు బాలాజీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం సీనియర్ టాలీవుడ్ నటుడు, పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బాలాజీ స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీకి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బాలాజీకి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతమని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు, గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, మాజీ సర్పంచ్ స్వప్నమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలు వితరణ







మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు మధిర వాస్తవ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఊటుకూరు వేణుగోపాల్ రావు పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి శ్రీమతి స్వరాజ్యలక్ష్మి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి నూతన వస్త్రాలు పండ్లు స్వీట్లు మహొన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి నూతన వస్త్రాలు అందజేసిన మరియు భోజనం అందజేసిన వేణుగోపాల్ రావుకి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వేణుగోపాల్ రావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, మాజీ మండల అధ్యక్షులు పల్లబోతు ప్రసాద్, కు%శీ%చం కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రం, ఉపాధ్యక్షులు కాజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి ని కలిసిన వనపర్తి ఎం ఎల్ ఏ...



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 30 (మనసాక్షి గొంతుక ):తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సోమవారం వనపర్తి శాసనసభ్యుడు తూడి మెగా రెడ్డి ప్రత్యేకంగా కలిశారు వనపర్తి జిల్లా కేంద్రం లో రవాణా శాఖ (ఆర్ టీ ఒ )నూతన కార్యాలయ భవననిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడం తో ఆయన సానుకూలంగా స్పందించారు వనపర్తి మండలం అప్పాయి పల్లి గ్రామ శివారులో రూ, 9.50 కోట్ల తో కార్యాలయం నిర్మించేందుకు త్వరలో జి వో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎం ఎల్ ఏ తెలిపారు ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ కృతజ్ఞతలు తెలిపారు.

## మహేష్ కుమార్ గౌడ్ తో ... ఎం ఎల్ ఏ ప్రత్యేక సమావేశం



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 30 (మన సాక్షి గొంతుక ): తెలంగాణ%ంవ% ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో వనపర్తి శాసన సభ్యుడు మేఘారెడ్డి సోమవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గం లోని రాజకీయ సమి కరణలపై చర్చించి నట్లు తెలిపారు ఆయన దృష్టిలో ఉంచిన పలు అంశాల పట్ల సానుకూలంగా స్పందించి నట్లు ఎం ఎల్ ఏ పేర్కొన్నారు అనంతరం జులై 4తేది న హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియం లో గ్రామ అధ్యక్షుల బహిరంగ సభకు సంబందించిన పలు అంశాల గురించి వారు చర్చించి నట్లు ఎం ఎల్ ఏ చెప్పారు.



## తవ్వి రోజుల తరబడి పూడ్చడం నెలలు తరబడ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వార్డుల వారీగా క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా ఆయా వార్డులలో సిసి రోడ్లు తవ్వి రోజుల తరబడి గుంటలు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని వలన ఆయా వార్డులలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనివలన స్కూళ్లకు వెళ్లే పిల్లలు బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. పిల్లలు ప్రజలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.వార్డులలో కొన్నిచోట్ల పైపులు వేసి చాంబర్ల వద్ద పని పూర్తి చేయకుండా అలాగే వదిలి పైపుల వద్ద వేసిన మట్టిని కూడా సరిగా పూడ్చనందువలన ఆయా ప్రదేశాలలో గుంటలు పడి ముఖ్యంగా రాత్రి వేళలో కిందపడి ప్రమాదానికి గురి అవుతున్నారు. అత్యవసరంగా చికిత్స అవసరమైన వారికి ఎమర్జెన్సీ వెహికల్స్ రాకుండా ఉండటం వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రజలు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బట్టి ఈ విషయాన్ని గుర్తించి అన్నిచోట్ల పనులు ఇష్టం వచ్చినట్లు చేయకుండా వార్డుల వారీగా మరియు ఆయా అవార్డులలో రోడ్లవారీగా ప్రారంభించిన పనులను పూర్తి చేయించి తర్వాత మిగిలినటువంటి వార్డుల్లో పని చేయవలసిందిగా సదరు విషయాన్ని స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రికి తెలియపరచమని మధిర పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా చేయగలరని మధిర బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ తరపున పట్టణ పార్టీ కమిటీ మరియు ఆయా అవార్డు కమిటీలు మధిర మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## ఆంధ్ర మీడియాకు ముస్తాబాద్ మండల పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.గత మూడు నాలుగు రోజులగా బి ఆర్ ఎస్ పార్టీ పైన ఫోన్ ట్యాపింగ్ విషయంలో అనవసరమైన అసత్య ప్రచారాలను ఊహాజనిత ఆరోపణలు చేస్తున్న ఆంధ్ర మీడియాకు ముస్తాబాద్ మండల పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం.మీకు మీరుగా ఊహించుకుంటూ మా పార్టీ నాయకులు పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారికి తగిన బుద్ధి చెబుతామని తెలియజేస్తున్నాం మా పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతి వారం లేదా 15 రోజులకు సత్య దూరమైన విషయాలను తెరపైకి తెస్తూ అందరి దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా ఒక సూచన మీకు ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలను అమలుపరచండి కానీ ఎప్పుడూ బి ఆర్ ఎస్ పార్టీని ఆడిపోసుకోవడం తగదని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల వి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ఉమ్మడి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ తాళ్ల రాజు పూస బాలయ్య తదితరులు పాల్గొన్నారు.






## గురు టి స్టాల్ ని ప్రారంభించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్ కుమార్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

అనుముల మండలం హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డు లో శ్రీరాంపల్లి వాస్తవ్యులు యడవెల్లి గురువయ్య కొత్తగా ప్రారంభించిన టీ స్థాల్ గురు చాయి కి వారి ప్రత్యేక ఆహ్వానమేరకు వారి టీ స్టాల్ ని సందర్శించి టీ సేవించి శుభాకాంక్షలు తెలియజేసి వినియోగదారులకు మంచి నాణ్యమైన, రుచికరమైన టీ అందజేసి వారి అభిమానాని చూరగోని వ్యాపారం బాగా వృద్ధి చెందాలని అభిలాషించిన ఏ.కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

# నాలానిర్మాణం పనులతో నూతన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి


## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



మన సాక్షి గొంతుక జూన్ 30మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధిప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్




లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు.ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే గారిని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం మరియు విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ పాల్గొన్నారు.



## ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం లో

### పాల్గొన్న..వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 30 (మన సాక్షి గొంతుక ):పెబ్బేరు పట్టణానికి చెందిన బజారు మన్యం వనపర్తి డి పో కంట్రోలర్ గా పని చేస్తూ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారిని శాలువా తో సన్మానించిన శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమం లో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## కందుకూర్ రైతులకు జొన్నల బ్యాగ్స్ పంపిణీ

సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..మహేశ్వరం మార్కెట్ కమిటీ కార్యాలయము దగ్గర కందుకూరు మండల రైతులకు జొన్నలు బ్యాగ్స్ 4 కిలోల కిట్స్ అధిక నాణ్యత గల, జన్యుపరంగా స్వచ్ఛమైన విత్తనాలు,ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఏడిఏ ఎం. సుధారాణి కందుకూరు మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య ఏఈఓ శ్రీహరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శివగల యాదయ్య, వెంకట్ రెడ్డి, అల్లే బిక్షపతి, ప్రశాంత్ కుమార్, సురేందర్, జావిద్, యుగేందర్ గౌడ్, పుష్ప దర్శన్, తదితరులు పాల్గొన్నారు



## బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు....

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 30(మనసాక్షి గొంతుక ): శ్రీరంగాపూర్ మండలంలో ని హైస్కూల్ ని వెంకటాపురం హై స్కూల్ ని సందర్శించడం జరిగింది, అక్కడ కాంపౌండ్, డైనింగ్ హాల్ లేదు, కంప్యూటర్లు కూడా లేవు ప్రహరీ గేటు కూడా లేకపోవడంతో పందులు మరియు కుక్కలు పాఠశాలలో సంచరిస్తున్నాయి,త్రాగునీటీ సమస్య కూడా వున్నాయి. అని విద్యార్థులు తెలియజేయడం జరిగింది, అలాగే నాయకులు విద్యార్థులను ప్రభుత్వం నుండి దుస్తువులు, పాఠ్యపుస్తకాలు సరిగ్గా అందుతున్నాయా అని అలాగే మధ్యాహ్నం భోజనం గురించి, మరియు పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. ఈ సమస్యలన్నీటిని వీలైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే మునుముందు విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు, పాఠశాలనుసందర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ బానుప్రకాష్,సాయికుమార్ చారి తదితరులు ఉన్నారు...




## పదవి విరమణ సన్మాన మహోత్సవంలో..

# పారిజాత నర్సింహారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుడుగా దరువు అంజన్న నియామకం



మన సాక్షి గొంతుక జూన్ 30 30జూన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు,కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను మంచి మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తా ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని పేర్కొన్నారు



## డిపో మేనేజర్ శంకర్ రావుకు వినతి పత్రం అందజేసిన నారాయణపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర డిపో మేనేజర్ శంకర్ రావుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి మధిర నుండి వయా జమలాపురం మీదుగా విజయవాడ బస్ సర్వీసును ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామంలో నుండి నడపవలసిందిగా కోరుతూ నారాయణపురం గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధిర డిపో మేనేజరకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బూసిపల్లి వెంకటరెడ్డి,కాంగ్రెస్ నాయకులు దోమందుల నాగేశ్వరరావు,కాంగ్రెస్ యూత్ లీడర్ బూసిపల్లి తిరుమల రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొనడం జరిగింది

## నిరుపేదలకే మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇయ్యాలి. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గఅనుమల మండలం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో పాల్గొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అర్హులైన నిరు పేదలకు మెదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి అనంతరం ప్రెస్ లో మాట్లాడిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం మండలం దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేసి ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దారదత్వం చేస్తుందని అన్నారు. రైతులకు మన చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారి నఅమలు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను నడిరోడ్డుకు తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం అమలు చేయడానికి పూనుకుంటుందని దీనిని కార్మికులంతా వ్యతిరేకించాలని ఆయన అన్నారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో మతం మతతత్వం అనే క్లాసును, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ లిపిట్టల రవి, పార్టీ నిర్మాణం,పని పద్ధతులు,శాఖల నిర్మాణం అనే క్లాస్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీ సభ్యులకు క్లాస్ లను బోధించారు. క్లాసుల లో ప్రిన్సిపాల్ గా కొండేటి శ్రీను, మండల కార్యదర్శిలు అవుతా సైదయ్య, దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బారాం చంద్రయ్య, జటావత్ రవి నాయక్, కత్తి లింగారెడ్డి, ఎస్ కే బషీర్, నల్లబోతు సోమయ్య, కొప్పు వెంకన్న, వేములకొండ పుల్లయ్య, మల్లికంటి చంద్రశేఖర్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్, యశోద, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.


తేది. 30-06-2025

శ్రీయుత గౌరవనీయులైన టి.జి.ఆర్.టి.సి డిపో మేనేజర్, సిరిసిల్ల గారికి,

అయ్యా,

విషయము :- సిరిసిల్ల నుండి గన్నెవానిపల్లె పోతుగల్ మీదుగా నామాపూర్ మోడల్ స్కూల్ వరకు బస్సును నడుపుట గురించి విన్నపము

- - o0o - -

పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా గతములో సిరిసిల్ల నుండి గన్నెవానిపల్లె పోతుగల్ మీదుగా ముస్తాబాద్ మీదుగా నామాపూర్ శివారులోని మోడల్ స్కూల్ వరకు బస్సు నడుస్తూ ఉండేది, ప్రతి రోజు 5 ట్రిప్పులు నడుస్తుండేది. పోతుగల్ గ్రామములో ప్రధాన రహదారి పనులు చేపట్టినందున బస్సు ప్రయాణము ఆగిపోయినది. దీనితో సిరిసిల్ల జిల్లా కు వచ్చే ప్రయాణీకులకు అనగా కార్మికులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు బస్సు ప్రయాణం లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పుడు పోతుగల్ మరియు గన్నెవానిపల్లె రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయినందున యధావిధంగా బస్సును నడపాలని మిమ్మల్ని కోరుతున్నాము. కావున దయచేసి సిరిసిల్ల నుండి గన్నెవానిపల్లె, పోతుగల్ మీదుగా ముస్తాబాద్ నుండి నామాపూర్ గ్రామ శివారులోని మోడల్ స్కూల్ వరకు గతములో నడిపిన విధంగా 5 ట్రిప్పులు బస్సులు నడపి ప్రజల సౌకర్యాలు తీర్చాలని మిమ్ములను కోరచున్నాము.

కావున మిమ్ములను దయచేసి కోరునది ఏమనగా పోతుగల్, గన్నెవాని పల్లె రహదారి పనులు పూర్తి అయినందున మునపటి మాదిరి పైన పేర్కొనిన రూటు నందు గతములో నడిపిన విధంగా బస్సును నడపాలని కోరుచున్నాము.

కృతజ్ఞతతో . . .

Received
T.G.S.R.T.C.
SIRCILLA DEPOT

ఇట్లు
తమ విధేయులు
(కోల కృష్ణ గౌడ్)
బి.జె.పి. నాయకులు
గ్రామము. పోతుగల్
మం॥ ముస్తాబాద్



# స్కూల్ పిల్లలకు కాలేజీకి వెళ్లి చదువుకుంటున్న వారికి బస్సు

హుస్నాబాద్  మన సాక్షి గొంతుక ప్రతినిధిస్కూల్ పిల్లలకి మరియు కాలేజీ కీ వెళ్లి చదుకుంటున్న వారికి బస్సు లేక ఇబ్బందిపడుతున్న సందర్భంగా ఈరోజు సిరిసిల్ల నుండి గన్నేవానిపల్లె, పోతుగల్ మీదుగా నామపూర్ మోడల్ స్కూల్ వరకు బస్సు గతంలో నడిచిన విధంగా 5 ట్రిప్పులు నడపాలని సిరిసిల్ల బస్ డిపో మేనేజర్ కి విజ్ఞప్తి చేయటంతో సానుకూలంగా స్పందించి అతిత్వరలో ఇచ్చిన రూటులో బస్సు నడిచేవిధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది



# ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని తన నివాసంలో పరామర్శించిన ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల హైదరాబాద్జి ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పరామర్శించారు.ఎమ్మెల్సీ తో పాటు.హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వాళ్ళు ఆకాంక్షించారు.




# జీవితాన్నే విద్యా సేవకు అంకితం చేసిన దంపతులకు ఘన వీడ్కోలు.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి,వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాసరెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,భీమిడి జంగారెడ్డి,నరేందర్ రెడ్డి,మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ కుర్మిద్ద సొసైటీ అధ్యక్షులుగా 11వ సారి ఏకగ్రీవంగా బందే మహేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నలగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం యాచారం మండలం పరిధిలోని కూర్మిద్ద గ్రామంలో పాలకవర్గ సభ్యులతో సమావేశం,ఎన్నికల అధికారిగా రిటైర్డ్ టీచర్ గోపిరెడ్డి కిషన్ రెడ్డి నిర్వహించారు. అనంతరం నూతన పాలకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా 11వసారి ఏకగ్రీవంగా బందే మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. పాలకవర్గ సభ్యులుగా సురిగి జంగయ్య, పలమోని నరసింహ, కొంతమదితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... పాడి రైతులకు నిరంతరం అండగా ఉంటానని అన్నారు. ఐదు పాల బిల్లులు రైతులకు పెండింగ్లో ఉన్నా కూడా సొసైటీ రైతులకు సంఘంలో ఉన్న డబ్బులతో బిల్లులో చెల్లించుకుంటూ ఇప్పటివరకు అన్ని విధాలు రైతులను కాపాడుకుంటూ వచ్చానని తెలిపారు. సంగం మంచి లాభాల బాటలో నడుస్తుందన్నారు. గత సంవత్సరంలో దాదాపు ఐదు నెలలపాటు బర్రె పాలు లీటర్ కు 3 రూపాయలు, ఆవుపాలకు 1,50 రూపాయలు తగ్గించడం జరిగిందని వివరించారు. సంఘంలో ఉన్న నిధులతో రైతులకు యధావిధిగా పాత పద్ధతిలోనే బిల్లులు చెల్లించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కమిటీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా యంజాల దేవేందర్ మాదిగ



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం జలపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ ఇంచార్జ్ బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు :: యంజాల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు :: జామ బాలకృష్ణ మాదిగ,ప్రధాన కార్యదర్శి :: యంజాల రోహిత్ మాదిగ కార్యదర్శి :: గద్దల సంజయ్ మాదిగ,అధికార ప్రతినిధి: మాదిగ కోశాధికారి: దోర్నాల గణేష్ మాదిగ ఆర్గనైజర్ . ఏంజెల సన్నీ మాదిగ దోర్నాల వంశీ మాదిగ ఏంజాల రవి మాదిగ యాంచాల వెంకటేష్ మాదిసలహాదారుడు: గద్దల రవీందర్ మాదిగ గుడ్డల మహేందర్ మాదిగ కంచ మహేందర్ మాదిగ గుండ్రపల్లి దానయ్య మాదిగ యాంజల జనార్దన్ మాదిగ రామ్చరణ్ నరసింహ మాదిగ యాంజల రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి డిఇఓ గారి పైన చర్యలు తీసుకోవాలి......

తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మనాజీపేట రమేష్ గౌడ్

ఖిల్లా ఘనపూర్ మండల్  జూన్ 30(మన సాక్షి గొంతుక ): స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ గారిని ఈరోజు వారి కార్యాలయంలో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా వనపర్తి డిఇఓ గారి పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ స్కూల్స్ విచ్చల విడిగా బుక్స్ మరియు స్కూల్లో ముందల టెక్నో టాలెంట్ గ్రామర్ అని భవన నిర్మాణం ఉన్న విద్యార్థులను ప్రైవేటు స్కూల్ యాజమాన్యం అదే విధంగా చదివించడం ఎన్నిసార్లు చెప్పినా డీఈఓ గారు పట్టించుకోకపోవడంతో. నేడు డైరెక్టర్ గారిని కలిసి డిఈఓ గారి పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది వెంటనే స్పందించినటువంటి డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ గారు జిల్లా కలెక్టర్ నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకొని తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ విద్యార్థితెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెస్త యాదగిరి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..



# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

జూన్ 30 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామం నుండి పిఎస్ సిఎస్ డైరెక్టర్ నార్కెట్ పెళ్లి మల్లమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది,ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య,జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేశం,డైరెక్టర్లు రామచంద్రు,పుట్ట నిర్మల, శ్రీరాములు,ఎండి మైబూబ్, వనం యాదయ్య,గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు,



# వేసవి కాలం పోయి వర్షాకాలం వచ్చినా ప్రజల దాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమల్గూడ గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ చెరువు సుందరీకరణకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ట్యాంకులు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ప్రారంభోత్సవానికి నోచుకోని ట్యాంకులు వేసవికాలం పోయి వర్షాకాలం వచ్చినా ట్యాంకులు ప్రారంభించారు ప్రజలకు మంచినీళ్లు అందించారు ఇకనైనా ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని రేవంత్ సర్కార్కు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భద్ర ముని రోహిణి రమేష్, టేకుల భాస్కర్ రెడ్డి, పొన్న జంగయ్య, భాస్కర్, కే అశోక్, కీసరి భాస్కర్ రెడ్డి, కరీం, గడ్డం వెంకటరెడ్డి,మర్రి నరసింహారెడ్డి, మర్రి జగన్మోహన్ రెడ్డి, అంకం కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, పన్నాల కృష్ణారెడ్డి, నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వర్ కు ఘన వీడ్కోలు

## సత్కారంలో భాగమైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభ సామ యాదిరెడ్డి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,జ్ఞానేశ్వర్ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి,జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన ప్రత్యేకమైన దృష్టిని పెట్టారు"అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,దిండు భూపేష్ గౌడ్,అరకల భూపాల్ రెడ్డి,మేకల రవీందర్ రెడ్డి,సిద్దాల లావణ్య బీరప్ప,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విజయ్,మదారి రమేష్,రాజ్ కుమార్,పల్లె జంగయ్య,సునీత బాలరాజ్,సుర్విలత,వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం

## చైర్మన్ గా కందటి దశరథరెడ్డి

జూన్ 30 మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం కొరటికల్ గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా కందటి దశరథరెడ్డిని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,డైరెక్టర్లుగా చిన్నం యాదగిరి, పన్నాల ఎల్లారెడ్డి,కట్టెకోల చిన్న యాదయ్య, చామకూర వెంకటయ్య, చిన్నం ముత్యాలు, బస్వ శంకరయ్య, చుంచు చంద్రయ్య, రంగు వెంకటయ్య, లగ్గాల శంకరయ్య, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో మాజీ చేర్మన్ చుంచు మల్లయ్య, శ్రీరాముల భవనాబుషి,బుడిగె వెంకటయ్య,చామకూర వెంకటయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, మామిడి నర్సిరెడ్డి, కోల నరేష్, చుంచు బాలరాజు, చుంచు నాగరాజు, రంగు మల్లయ్య, జోగు నర్సయ్య ,చుంచు నర్సయ్య, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, కొమురెల్లి మల్లారెడ్డి, పాల సంఘం సంఘం సెక్రెటరీ గజ్జెల్లి వినయ్, మబ్బు సోమయ్య, లగ్గాల నరహరి, బెజ్జరబోయిన మురళి, రంగు వెంకటయ్య, చిన్నం లక్ష్మయ్య, ఎలిమినేటి యాదగిరి, సయ్యద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు,

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసిన పైప్ లైన్ రోడ్ శ్రీ లక్ష్మిగంగాఎంక్లేవ్.
### కాలనీవాసులులి60 ఫీట్ల రోడ్డు నుండి 40 ఫీట్ల రోడ్డుకు తగ్గించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు

## సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



మన సాక్షి గొంతుక జూన్ 30 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని132 జీడిమెట్ల డివిజన్,పైప్ లైన్ రోడ్, శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ లో గత 20 సంవత్సరాల నుండి 350 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.. గతంలో నుండి 40 ఫిట్ల రోడ్డు ఉంది కాని ఇప్పుడు రోడ్డు వైండింగ్ లో భాగంగా 60 ఫిట్ల రోడ్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు మార్కింగ్ చేసారని ఎలాగైనా తమ కుటుంబాలకు ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు కలిసి విన్నవించుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ శ్రీ లక్ష్మిగంగా ఎంక్లేవ్ కాలనీవాసులు అందజేసిన వినతిపత్రం పట్ల వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారందరి కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రెటరీ రమణ రెడ్డి, ఉపాధ్యక్షులు పెంటరెడ్డి, సెక్రెటరీ కృష్ణయ్య, సభ్యులు కౌశిక్, సురేందర్ ప్రసాద్, నాయుడు కాలనీవాసులు పాల్గొన్నారు..

### జూనుతుల గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడి దారుణం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం జూనూతల గ్రామంలో ఒక మహిళపై జరిగిన అత్యాచారం, హత్యాయత్నం ఉద్రిక్తత కలిగించింది. ఆ గ్రామానికి చెందిన మంకెన జ్యోతి (32) అనే మహిళపై అదే గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు మహేష్ అత్యాచారానికి పాల్పడి ఆమెను చంపేందుకు ప్రయత్నించిన దారుణ ఘటన ఇది. జ్యోతి జీవనోపాధి కోసం మిర్యాలగూడలో నివసిస్తూ అప్పుడప్పుడు సొంత గ్రామమైన జూనుతులకు వచ్చేది . వివాదాలు తలెత్తడంతో మహేష్ ఓ పన్నాగం పూనీ ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. గత రాత్రి దేవరకొండ నుంచి కారులో జ్యోతిని తీసుకెళ్తూ మార్గమధ్యంలో వాగ్వాదం జరిగిన సమయంలో మహేష్ తనతో తీసుకొచ్చిన గడ్డి మందును బలవంతంగా తాగించాడు. జ్యోతి అపస్మారస్థితిలోకి వెళ్లిన తర్వాత కారులోకి ఎక్కించుకొని తీసుకు వెళ్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అనుమానంతో కారును ఆపి తనిఖీలు చేశారు. పరిస్థితిని గమనించిన పోలీసులు వెంటనే జ్యోతిని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆమె మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు కేసును ఆత్మహత్యగా మలిచేందుకు మహేష్ ప్రయత్నించాడని ఆమె భర్త శ్రీనివాస్ రెడ్డి బంధువులు ఆరోపించారు. వారి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. గుర్రంపొడు ఎస్ఐ పసుపులేటి మధు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అంతకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు మరిన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# ప్రమాద ఘటన బాధాకరం...

ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు..

ప్రతి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం..

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి...

ప్రభుత్వం తరపున ఆదుకుంటాం..

## నీలం మధు ముదిరాజ్..






మన సాక్షి గొంతుక జూన్ 30 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధిపటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పాశమైలారంలోనీ సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదం బాధాకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం మంత్రులు దామోదర రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, జిల్లా అధికారుల వెంట ప్రమాద స్థలాన్ని పరిశీలించడంతో పాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తం అయిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. గాయపడిన 26 మందికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలకు తరలించే విధంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

### రాజీవ్ గృహకాల్పలో జరుగుతున్న అవకతవకలు
### అడిషనల్ కలెక్టర్ కు.పిర్యాదు చేసిన బాధితులు



మన సాక్షి గొంతుక, జూన్ 30 :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని రాజీవ్ గృహకాల్పలో జరుగుతున్న అవకతవకలు అలాగే సమస్యలపై మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో అనేక అవకతవకలు జరుతున్నాయని, రాజీవ్ గృహకల్పలో ఖాళీగా వున్న ప్లాట్లులలో అనేక అరాచకం కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికంగా వున్న ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. అక్కడ సమస్యలపై పోరాటం చేసే యువత గంజాయికి, మద్యానికి బానిసలుగా మరీ సమస్యలపై పోరాటం చేయడం వదిలేశారని అన్నారు. రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 31 ప్లాటు నెంబర్ 25 ఖాళీగా వుందని, దాదాపు 50 ప్లాట్లు ఎవ్వరి కేటాయించలేదని, వాటిని కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారని స్థానిక ప్రజలు తెలిపారన్నారు. అట్టి ప్లాట్లును పరిశీలించి కబ్జాదారులను ఖాళీ చేయించి పేద ప్రజలకు కేటాయించాలని, లేనిపక్షంలో సీపీఐ పార్టీగా పేద ప్రజలకు పంచుతామని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి.కుమారు తదితరులు పాల్గొన్నారు.

## రా చెరువు ను నాలా కబ్జా నుంచి రక్షించండి:

### -సిపిఐ పార్టీ మండలకార్యదర్శి...రచ్చ కిషన్



మేడిపల్లి/మన సాక్షి గొంతుకబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రా చెరువు నాలాను కబ్జా నుంచి రక్షించాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు కింద 33 అడుగుల నాలా ఉంది. ఇటీవల కాలంలో 12 అడుగులతో వాటర్ స్టాము (నాలా) పనులు చేపట్టారు. మరో 12 అడుగులతో రోడ్డు వేశారు. పక్కనే అంబేద్కర్ కాలనీ ఆనుకొని ఉన్నది. ఈ కాలనీకి ఆనుకొని ఉన్న నాలా కి ఓ వ్యక్తి 50 గజాలను స్థలం ఆక్రమించుకొని ఇటీవల ఇందిరమ్మ స్కీం కింద నిధుల మంజూరు చేయించుకొని పాత ఇంటిని కూల్చివేసి, నాలా స్థలం మరియు పాత ఇంటి స్థలములు కలుపుకొని నిర్మాణం చేపట్టాడు నాలా స్థలంలో పిల్లర్లు వేసి ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడు కావున ఇట్టి నిర్మాణం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మేడిపల్లి మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి బి కె ఎం యూ మండల కార్యదర్శి కే మహాలక్ష్మి మేడిపల్లి మండలం కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, నర్సమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అలే కుమార్ పర్యటన



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,పార్టీ బలోపేతానికి పలు గ్రామాలను క్లస్టర్లుగా విభజించి,ఆయా క్లస్టర్లకు ప్రత్యేక కమిటీలు నియమించడమైంది.ఈ మేరకు క్లస్టర్ కన్వీనర్ ఆలే కుమార్ నేతృత్వంలో కందుకూరు మండలంలోని ఆకుల మైలార గ్రామం మరియు మిరా?న్పేట్ గ్రామాలను ఈరోజు సందర్శించారు.గ్రామంలోని సీనియర్ నాయకులు,శాఖాధ్యక్షులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులతో కలిసి సమావేశమై పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు,సలహాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:నరసింహ యాదవ్ మహేశ్వరం మండల సీనియర్ నాయకుడు,మన్నాన్పల్లి ఏ రాజేందర్,బాలకృష్ణ అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షుడు,ఆర్.రమేష్ పెండ్యాల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు,దుబ్బచర్ల గ్రామ నాయకులు పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం క్రియాశీల చర్చలకు వేదికగా నిలిచింది.

### నేడు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నిక

#### మన్నెగూడ లో జరిగే ఎన్నికకు మహేశ్వరం బిజెపి నాయకులు కదలి రావాలి మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు టీ.యాదేశ్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండలం పెద్ద ఎత్తున తరలిరావాలని మండల్ అధ్యక్షులు యాదేశ్ పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు గాను రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేద కన్వెన్షన్ హాల్లో రేపు ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే సమావేశానికి మహేశ్వరం మండలం లోని బూత్ అధ్యక్షులు, మండల పదధికారులు , మాజీ ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేద కన్వెన్షన్ హాల్ కి చేరుకొని ఈ యొక్క సమావేశంలో భాగస్వామ్యం కావాలని కోరుచున్నాము.

### నరసింహారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మధుర నగర్ లో నివాసం ఉండే పేరు మల్ల నరసింహ రెడ్డి మృతి చెందారు అన్న వార్త తెలుసుకున్న వెంటనే మాజీ మేయర్ చిరిగింత పారిజాత నరసింహారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరించడం జరిగింది



## మహేశ్వరం దర్గాలో ఘనంగా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన హజ్రత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాద్రి రహ్మత్‌ల్లా అలై దర్గాలో 2025 జూన్ 29 ఆదివారం రోజున ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ ఉత్సవాలు దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా దర్గాకు గ్రామస్తులు,భక్తులు గ్రంథాలు,దట్టీలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ సత్తార్,మహమ్మద్ మాజీత్ ఖాన్,మహమ్మద్ అశ్వక్ ఖాద్రి పాల్గొన్నారు.గ్రామ యువత నుంచి సయ్యద్ షాబాజ్ అలీ,మహమ్మద్ రిజ్వాన్,మహమ్మద్ సోహెల్,మహమ్మద్ అనాస్ ఖాద్రి,మహమ్మద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



## ఆర్టీసీ సేవలకు శాలువాలతో ఘన సన్మానం

**పదవీ విరమణ పొందిన డ్రైవర్ నాగిళ్ల శంకర్‌కు శాద్నగర్‌లో సత్కార సభ**

షాద్ నగర్, జూన్ 30 (మన సాక్షి గొంతుక:తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఆర్టీసీ)లో ముప్పై ఏళ్లకు పైగా కృషి చేసి పదవీ విరమణ పొందిన డ్రైవర్ నాగిళ్ల శంకర్ కు శాద్నగర్‌లో ఘనంగా సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం హర్షాతిరేకంగా సాగింది.ఈ సందర్భంగా శంకర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు మాట్లాడుతూ నాగిళ్ల శంకర్ నిబద్ధత, శ్రమ, నైతికతకు నిలువెత్తు ఉదాహరణ. సంస్థకు అంకితంగా పనిచేశారు. ఆయన సేవలు మరిచిపోలేనివి" అని అభినందించారు.ఈ కార్యక్రమంలో లింగందన లక్ష్మీనారాయణ గౌడ్, గుడ్డ సుదర్శన్ గుప్తా, నాగిళ్ల వెంకట్, అశోక్ గౌడ్, సిహెచ్ రాములు, రవీందర్ గౌడ్, నాగేంద్ర, శ్రీశైలం తదితర ప్రముఖులు పాల్గొన్నారు.వారు కూడా శంకర్ సేవలను కొనియాడుతూ, ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ అందరికీ ఆదర్శమన్నారు.శంకర్ మాట్లాడుతూ"ఇన్ని సంవత్సరాలు సంస్థకు సేవ చేయడం ఒక గౌరవం. ఈ సత్కారం నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తోంది. అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని పేర్కొన్నారు హాజరైనవారు:ఆర్టీసీ యూనియన్ నాయకులు, సహచర డ్రైవర్లు, కండక్టర్లు, స్థానిక ప్రముఖులు, కుటుంబసభ్యులు,



## సమైక్యలో శ్రేష్ఠత సాధించిన నర్సప్పగూడ లక్ష్మీనరసింహ సంఘం

నందిగామ, జూన్ 30 (మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో సుసంపన్నంగా కొనసాగుతున్న లక్ష్మీనరసింహ మహిళా పొదుపు సంఘం ఒక గొప్ప గుర్తింపు సాధించింది. శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో ఇటీవల నిర్వహించిన అభ్యుదయ సమాఖ్య 13వ వార్షిక మహాసభలో ఈ సంఘానికి "ఉత్తమ సంఘం అవార్డు" లభించింది.సమైక్య పరిధిలోని మొత్తం 33 సంఘాల మధ్య నర్సప్పగూడ సంఘం అత్యుత్తమ పనితీరు కనబరిచి ఈ గౌరవాన్ని పొందింది. ఈ అవార్డు కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నీరటి సిద్దయ్య, ఉపాధ్యక్షుడు కాట్న బాల్ రాజ్, కార్యదర్శి కంద్యానం యాదయ్య, కోశాధికారి బంటారం శివకుమార్, సహాయ కార్యదర్శి పోల్కంపల్లి జయమ్మ, పాలకవర్గ సభ్యులు నీరటి శీను, జంగిలి శేఖర్, కోడిచర్ల జయమ్మ, కొంగర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నీరటి సిద్దయ్య మాట్లాడుతూ ు

"ఈ అవార్డు మా సంఘ సభ్యుల కష్టసాధ్యమైన సమిష్టి కృషికి నిదర్శనం. అందరూ అంకితభావంతో పనిచేసిన ఫలితంగా ఈ గౌరవం లభించింది. ప్రతి ఒక్క సభ్యునికీ, పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని పేర్కొన్నారు.ఈ సంఘం మహిళల ఆర్థిక స్థిరత, స్వయం ఉపాధి అభివృద్ధికి శ్రమిస్తున్న తీరు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## నిరుపేదలకి నిత్యవసర సరుకులు పంపిణీ.





తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్తిరుమలాయపాలెం మండలం లోని (సీబీఎఫ్) చేగువేర భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో. సోమవారం నిరుపేద కుటుంబాలకు. నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా. ఫౌండేషన్ చైర్మన్ జి చంద్ర శేఖర్ మాట్లాడుతు.. మండల పరిధిలోని. సుబ్లేడు, కొక్కిరేణి, పిండీప్రోల్ గ్రామలకు చెందిన 12 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.. ఈ సమాజం లో ఎందరో నిరుపేదలు ఒకపూట భోజనం చేయలేని పరిస్థితిలో. ఉన్నారు అని. ఆకలితో అలమటించి చాలామంది చనిపోతున్నారు అని. అలాంటి వారికి అండగా ఉండడం కోసమే. ఈ సి బి ఎఫ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగింది అన్నారు. ఈ ఫౌండేషన్2019 లో మొదలు పెట్టి. ఆనాటి నుంచి ఈనాటి వరకు రెండు తెలుగు రాష్ట లో 680 నుండీ 700 మందికి పైగా పేద వృదులకు.అనాథలకు. వితంతువూలకు.నిత్యవసర సరుకులు పంపిణీని చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు. ఫౌండేషన్ ద్వారా. తన వంతు గా నిరుపేద కుటుంబాలకు నేరుగా వారి ఇంటికి వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పేద వృద్దులకు అండగా ఉండడం కోసం త్వరలో . వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తున్నాం అని ఈ

సందర్భం గా అయన వెల్లడించారు. ఈ. నిత్యవసర సరుకులు రెండు నెలలకి సరిపడా 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, టీ పొడి, కారం,ఉప్పు, గోధుమపిండి , ఇంకా రకరకాల వస్తువులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు,ఈకార్యక్రమంలో. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి, మరియు కళాశాల ఉపాధ్యాయులు, మౌలాలి నారాయణ, పరుశురాం, భద్రం లలిత, శ్రీలత, మరియు ఫౌండేషన్ బృందం, గంట భీమయ్య, సుధాకర్, కొమ్ము రమేష్, అజిత, హరితశ్రీ, రాధిక,మల్లయ్య, సందీప్,గంట రవికుమార్. తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 30, (మనసాక్షి గొంతుక) : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం నిర్వహించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గ పరిధిలోని 7మండలాల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పిసిసి పరిశీలకులు పిసిసి ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ, పిసిసి ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, ధర్మారావు లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై 04న మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొననున్న సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి పార్టీ సమర్థులైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. పార్టీ ఎవరిని ఎన్నుకున్నా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీలో మళ్ళీ పాత, కొత్త అనే విషయం తీసుకురావద్దని, అందరం కలసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజల్లో ఉంటూ విజయావకాశాలు ఉన్న వారికే అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపు కోసమే కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన గెలుపుకు దోహదపడాలని సూచించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం

-మార్కెట్ లో దళారి వ్యవస్థ కు అవకాశం ఇవ్వం
-త్వరలో కోహెడ లో అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాటు
-ముఖ్యమంత్రి చే శంకుస్థాపన
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్:రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సోమవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి స్వాగతం పలికిన పాలకవర్గం కార్యాలయం ముందు మొక్కను నాటిన ఎమ్మెల్యే.మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలను త్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు, షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని,వాటిని తగ్గించాలని%ా%లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఎన్టీఆర్ మార్కెట్ ముందు కొంత మంది దళారులు వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయంకు గండి కొడుతున్నారని,రైతులకు మార్కెట్ లో అవకాశం ఇస్తామని,దళారులకు చోటు లేదని,పోలీస్ చెక్ పోస్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోహెడ లో ఏర్పాటు చేయబోయే అధునాతన మార్కెట్ కి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేస్తామని,దేశంలోనే మంచి సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.అవసరం అయితే పక్కన ఉన్న ప్రభుత్వ భూములను మార్కెట్ కి అప్పగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు,రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్ ,జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్, డి ఈ రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్, శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి,డైరెక్టర్లు,జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు,అంజయ్య,లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి,నవరాజ్ ,నర్సింహ,వెంకట్ గుప్తా,ఇబ్రహీం తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# నల్లవారిపల్లిలో అభివృద్ధి పరుగులు

## హైమాస్ట్ లైట్ల ప్రారంభం %-% బీటీ రోడ్, డ్రైనేజ్ పనులకూ హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నల్లవారిపల్లి, జూన్ 30 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం నల్లవారిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 1.50 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి పట్ల తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.గ్రామస్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే మీరు చెప్పిన సమస్యలన్నింటినీ గమనించాను. రాబోయే రోజుల్లో ఈ గ్రామానికి బిట్‌మిన్ రోడ్డు మంజూరు చేస్తాను. డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలకూ నిధులు తీసుకురాగలుగుతాను. ఇచ్చిన మాటను తప్పను" అని స్పష్టం చేశారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. "మా ఊరు అభివృద్ధి దిశగా ముందుకెళ్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్పులు కనపడుతున్నాయి. డ్రైనేజ్, రోడ్డులు, లైట్లు... ఇలా అన్నింటినీ ఎమ్మెల్యే సొంతంగా చూసుకుంటున్నారు," అని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్ కుమార్, మాడుగుల మండల మహిళా అధ్యక్షురాలు విజయరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కే. పెద్దయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలుగమల్ల మల్లయ్య, గజ కృష్ణయ్య, గౌరిగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సరికొండ యాదయ్య మృతి బాధాకరం

## కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి సంతాపం



షాద్ నగర్, జూన్ 30 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):కేశంపేట మండలానికి చెందిన సరికొండ యాదయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కన్నుమూయడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పేర్కొన్నారు. వేమల్ నర్వ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యాదయ్య మృతి కలచివేసింది. కుటుంబ సభ్యులు అధైర్యపడకూడదు. మేమంతా మీకు అండగా ఉంటాం," అని ధైర్యం నూరిపోశారు.గ్రామస్థులు, స్థానిక నాయకులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాదయ్యకు అంతిమ వీడ్కోలు పలికారు.


# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి అనధికారంగా ప్రవేశంచారని కేసు నమోదు చేసిన అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులు అధికారుల మాటలను లెక్క చేయకుండా అనధికారంగా ప్రవేశంచారని వారిపై అధికారులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద నిర్మించబడ్డ డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్లను లబ్ధిదారులు అనధికారికంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆర్%ఆ%బి) విభాగం ఆర్. వినోద్ కుమార్ లబ్ధిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంచాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ప్రభుత్వం పేదల కోసం 96 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించారు. ఇందులో లింగంపల్లి, మంచాల, నోముల గ్రామస్తులు ఉన్నారు. వారు 96 ఇండ్లలో అధికారులు మాటను లెక్కచేయకుండా అక్రమంగా ఇండ్లలోకి వెళ్లారని, ఈ విషయంలో రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్%ఆ%బి) విభాగం ఆర్. వినోద్ కుమార్ అక్కడికి చేరుకొని అక్రమంగా ఇండ్లలోకి వెళ్ళిన వారితో మాట్లాడి ఖాళీ చేయాలని చెప్పడంతో కొంతమంది అక్కడినుండి వెళ్లిపోయారు. ఇంకా 20 మంది అక్కడే ఉన్నందున ఎంత చెప్పినా వినకపోవడంతో వారిపై మంచాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పోలీసులు వెల్లడించారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో చోరీ

## ౨2లక్షల విలువగల పంచలోహ విగ్రహాలు అపహరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:అయ్యప్ప స్వామి ఆలయంలో చోరీ జరిగిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం చోరీ జరిగింది. ఈ ఘటన లో దుండగులు ఆలయ తలుపు గడియ పగలగొట్టి అందులోకి ప్రవేశించి సుమారు 2లక్షల విలువ గల పంచలోహ విగ్రహాలను అపహారించుకపోయారు. విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దింతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

